# జానకి

శ్రీమతి
పి. షహనాజ్



నమస్కారం !!

నాపేరు నిర్మల. చాలారోజులుగా మీకు ఉత్తరం రాయాలనుకుంటున్న మీ అభిమానిని. ఏదో చెప్పి మిమ్మల్ని విసిగించాలని. మీ అమూల్యకాలాన్ని వేస్టుచేయాలని కాదు. నా సమస్యకు పరిష్కారం చెబుతారనికాదు.

కాని—ఎందుకో నాగుండెలోని బాధను రెండోమనిషికి చెప్పాలన్పించని నాకు, మీతో చెప్పాలని చాలాసార్లు అన్పించడంతోచివరికి...

చదవడం ఆపింది విజయ. కవరు వెనక్కి తిప్పి ఊరిపేరు చూసింది. హైద్రాబాద్.

తిరిగి చదవడం మొదలుపెట్టింది.

"నాకు పెళ్ళయి ఐదేళ్ళవుతోంది. మా కిద్దరు పిల్లలు. ఆయన నాకు భర్త అయినందుకు 'మంచివారు' అని చెప్పాలో, ఆయనకు భార్యనైనందుకు నేను దురదృష్టవంతురాలనని చెప్పాలో తోచడంలేదు."

పెళ్ళయిన తొలిరోజుల్లో ఆయన నన్ను చాలాప్రేమగా చూసుకుంటారనిఅనుకున్నాను.

కారణం మరేంలేదు,

వారికంటె నేను చాలా బావుంటానట. వాళ్ళింట్లోవాళ్ళకు నాతోపాటు, నాన్నగారు వారికిచ్చిన కట్నంకూడా నచ్చింది. పందిట్లో అందరూ, ఆయన చాలామంచివాడని, నేను చాలా అదృష్టవంతురాలినని చెప్పుకున్నారు. అందుకే మా అక్కయ్య, అమ్మకూడా నేను ఆనందంగా హాయిగావుంటానని చెప్పారు.

నిజంగానే ఆయన నాతో బాగానే వుండేవారు. ఎంతో ప్రేమగా చూసుకునేవారు. నేను ఆనందంతో పొంగిపోయేదాన్ని—కాని వున్నట్టుండి, ఎంతో ప్రేమగా చూసుకునే అతనిలో ముభావం—వరసగా రెండుమూడు రోజులు నాతో సంబంధం లేనట్టుగా, నేను తనకేమీ కానట్టుగా, యిన్నాళ్ళు నన్ను ప్రేమగా చూసుకోవడంలో ఏదో చేయరాని పని చేసినట్టు బాధపడిపోవడం, నిద్రలేకుండా నిట్టూర్పులు విడుస్తూ కుర్చీలో గంటలతరబడి కూర్చుండిపోయేవారు. అలా ఓ రెండుమూడు రోజులు గడిచాక, మళ్ళీ మామూలుగా మారిపోయేవారు. నాతోమునుపటిలానే మామూలుగా వుండేవారు. గడిచిన రెండుమూడు రోజులు అసలేం జరగనట్టు తిరిగే అతడి ధోరణి ఎలా అర్థం చేసుకోవాలో తెలిసేదికాదు.

ఆ తరువాత తెలిసింది. పెళ్ళికిముందు ఆయన ఎవరినో ప్రేమించారని,

పెళ్ళెందుకు జరగలేదో నాకర్థం కాలేదు. ధైర్యం కలగలేదు నాలో.

మరికొన్నాళ్ళకు ఆ విషయం కూడా తెలిసింది. వారు ప్రేమించిన అమ్మాయికులం, వీరి కులం ఒకటి కాకపోవడంవల్ల, పెళ్ళి జరగలేదని.

ఆయనను చేసుకొని సుఖపడడం మాట ఏమిటోకాని, పెళ్ళి చేసుకున్న నేరానికి బాధపడని క్షణం అంటూ లేకపోయింది. చీకటి తరువాత వెలుగొస్తుందంటారు. కాని-నాకా ఆశ లేదు. మూర్ఖత్వం మూర్తీభవించిన ఆయనలో వస్తుందనుకోను.

పెళ్ళయిన ఏడాదికి మాకో పాప పుట్టింది. ఆయన ధోరణిలో మార్పు రాలేదు. కాని, ఆయన్లో అంతకుముందులేని, రాని అనుమానం ఒకటి చోటుచేసుకుంది.

పెళ్ళికిముందు నేను ఎవరినో ప్రేమించి ఆయనను పెళ్ళాడానని, ఆయనను నేనిప్పుడు ప్రేమిస్తున్నాననేది వొట్టి నాటకం, నటన అని.

పచ్చకామెర్ల రోగికి ప్రపంచం అంతా పచ్చగా కన్పించినట్టు, ఆయన జీవితంలో జరిగింది జరుగుతోంది. మరొకరి జీవితంలో జరిగినట్టు, జరుగుతున్నట్టు ఊహించడం.... పరోక్షంగా ఆయన నన్ను ప్రేమించడంలేదని తెలిసిపోయింది. కాని, చేయని నేరాన్ని నెత్తిన వేసుకోలేకపోయాను.

పల్లెటూళ్ళో పుట్టి పెరిగిన నాకు ఈప్రేమలు తెలీవు. పెళ్ళిచూపులంటూ జరిగి, పెళ్ళయింది ఒక్కరితోనే. ఆయనకు నమ్మకం కుదరలేదు.

ఎలాచెబితే నిజాన్ని అర్థం చేసుకుంటారో తెలీక, ఆయన అనే సూటిపోటి మాటలకు బాధపడిపోయేదాన్ని.


"అతను అందంగా వుండేవాడా ? నాకంటేనా? డబ్బుగలవాడా? ఏం చదువుకున్నాడు?"

పెళ్ళెందుకు జరగలేదూ? కులం తేడానా లేక కట్నందగ్గర పేచీవచ్చిందా ?"

"అతనితో ఒంటరిగా ఎప్పుడైనా కలిసి మాట్లాడావా?" అంటూ అడిగే ఆయన మాటల వెనుక దాగిన జుగుప్సాకరమైన ఆలోచన నన్ను చిత్రవధ చేసేది. ఏంచెప్పలేక ఏడిస్తే—

"ఏడుస్తావెందుకు? నీకింకా అతనిమీద

పచ్చకామెర్ల రోగికి ప్రపంచం అంతా పచ్చగా కన్పించినట్టు, ఆయన జీవితంలో జరిగింది జరుగుతోంది మరొకరి జీవితంలో జరిగినట్టు, జరుగుతున్నట్టు ఊహించడం. పరోక్షంగా ఆయన నన్ను ప్రేమించడం లేదని తెలిసిపోయింది. కానీ, చేయని నేరాన్ని నెత్తిన వేసుకోలేను



మనసుంటే విడాకులిస్తాను. పెళ్ళి అతడితోనే వుండు। ఒక పాప పుట్టిందని గెంటేస్తాడేమో।" అంటూ అనేవాడు.

ఒకరోజు నా మాంగల్యంమీద (అప్పటికి నాకింకా మాంగల్యంమీద నమ్మకం పోలేదు) పాపమీద ప్రమాణం చేసి నిజం చెప్పాను.

దానివల్ల ఆయనకు నమ్మకం కలగడానికి బదులుగా అనుమానం పెరిగిపోయింది.

నువ్వు చెప్పేది నిజం అయినప్పుడు. మళ్ళీ మళ్ళీ నాతో చెప్పి నమ్మించాల్సిన అవసరం నీకేమిటి? ఎందుకు ప్రయత్నిస్తావ్? అంటూ నిలేశారు.

నిర్ఘాంతపోవటం తప్ప చేసేదేమీ లేకపోయింది.

మనిషిలో ఓర్పు నశించాకా మిగిలేది మొండి ధైర్యం కాబోలు! నాలో అదిప్పుడు పేరుకుపోయింది. నాలో లోపాన్ని వెదికే ఆయన, తనలో వున్న ఆ లోపాన్ని గుర్తించకపోవడం అవివేకం. ఒక్కసారి జాలి వేస్తుంది. ఏది ఏమైనా....ఆ అమ్మాయి ఎవరో కాని....చాలా చాలా అదృష్టవంతురాలనిపిస్తుంది.

ఈ మధ్య మీ కథ ఒకటి పత్రికలో చదివాను. మీ రచనలంటే నాకెంతో యిష్టం. ఆయనకూడా చదువుతారు. కాని....ఎందుకో మీ రచన చదవగానే చిరాకుపడిపోతారు. (నిజానికది భుజాలు తడుముకోవడం)

నా మనసుకు అసలు ప్రశాంతత లేదు. మీకెప్పుడైనా వీలుంటే....నాకు వుత్తరాలు రాస్తూ వుండండి....కథల్లోని మీ అభిప్రాయాలు నాకు కొండంత ధైర్యాన్ని యిస్తాయి. లక్ష ఆలోచన్లు రేపుతాయి. అందుకే-మీతో స్నేహం చేయాలని వుంది. ఉత్తరం....మీకు వీలున్నప్పుడు రాయండి. మీ ఉత్తరం కోసం ఎదురుచూస్తుంటాను.

సెలవ్

నిర్మల.

ఉత్తరం చదివి—"ఆ అమ్మాయిని అతడు చాలాగాఢంగా ప్రేమించివుంటాడు విజయా। అందుకే ఆ అమ్మాయి గుర్తుకురాగానే భార్యతో సరిగ్గావుండక ఆ తరువాత ఆలోచించి తిరిగి....చంద్రం మాటలు పూర్తికాకముందే—

నేను కళ్ళెత్తి చూశాను.

"ఆ అమ్మాయిని అతనంత గాఢంగా ప్రేమిస్తే పెళ్ళెందుకు చేసుకోలేదు. కేవలం కులంపేరుతో పెళ్ళి జరగని ఆ ప్రేమ ఎంత గొప్పది? ఎంత 'గాథ' మైంది" అన్నాను.

"అసలు విజయా। నువ్వు రచయిత్రివన్న

పోతేగాని....ప్రేమంటే నీకు తెలీదోయ్" అన్నాడు చంద్రం సూటిగా.

విజయ నవ్వేసి "అసంగతి నాకంటె నీకు బాగాతెలుసు. కాని"

"ప్రేమించిన అమ్మాయిని పెళ్ళాడలేక పోయాడు. పెళ్ళాడిన అమ్మాయిని ప్రేమించడం చేతకాదు. పైగా దరిద్రపు అనుమానాలు."

"ఎంతైనా మగవాడుకదా భరించలేడు".

"పాపం! ఆడది భరిస్తుందేం? ఆ అమ్మాయి నిజంతెలిసికూడా భర్తను ప్రేమిస్తూ కాపురం చేయాలనుకుంటుంటె వెధవనుమానాలు".

"ఒకవేళ ఆ అమ్మాయి నిజంగా ఎవరినో ప్రేమించి పెళ్ళాడలేక యితణ్ణి పెళ్ళాడిందనుకో....ఇతను అంతేకదా అలాంటప్పుడు. ఆ అమ్మాయిని నిందించి నిలదీసే అధికారం, అర్హత అతడికున్నాయా? ఆలోచించండి" అంది

"ఎవరినో ప్రేమించి, ఈనాడు తనను ప్రేమించడంలేదని అనుకునేముందు, తాను చేస్తున్నదేమిటో ఒక్కసారి ఆలోచించుకోవాలి కదా!" అంది విజయ.

"విజయా! నీ అభిమానులకు, వాళ్ళురాసే ఉత్తరాలకు ఓ నమస్కారం కాని....పద ఆకలేస్తోంది" అన్నాడు చంద్రం.

"చంద్రా! ఒకవేళ నేను ఒకబ్బాయిని ప్రేమించి ఏదో కారణాలవల్ల నిన్ను పెళ్ళి చేసుకున్నాననుకో.... నువ్వు...నువ్వేంచేస్తావ్!

"అదినాకంటె నీకే బాగాతెలును" అంటూ నవ్వి "యిప్పుడు నన్ను ప్రేమిస్తున్నావన్న నమ్మకం నాకుంది. నిన్నటి గురించా—నాకు సంబంధంలేని నిన్నగురించి ఆలోచించే ఓపిక నాకులేదు. యింకా రేపు నువ్విలాగేకూర్చుంటే యివాళగురించి ఆలోచించే ఓపికుండదుగాని.... పద" అన్నాడు.

* * *

మరో ఆరునెలల తరువాత—

"రేపు" మనం హైదరాబాద్ వెళ్తున్నామోయ్" అంటూ వచ్చాడు చంద్రం.

"ఎందుకు?" అన్నా నేను

"మా ఫ్రెండు, మీ అన్నయ్య పెళ్ళి".

"నిజంగానా....శంకరం పెళ్ళా" అన్నాను.

"అవును...."అన్నాడు.

"అలాగే మీ అభిమానిని చూసివద్దాం" అన్నాడు.

"నిర్మలనా!" అన్నాను.

ఈ ఆరునెలలుగా నిర్మలకు నాకు ఉత్తరాల ద్వారా పరిచయం స్నేహంగా మారిందనే చెప్పాలి. ఓసారి ఉత్తరంలో హైద్రాబాద్‌వస్తే నన్ను తప్పకుండా కలవాలి అంటూ రాసింది. అందుకే చంద్రం మాటలకు సరేనన్నాను. కాని నిర్మలకు ముందుగా రాసే వ్యవధి లేకపోయింది.

తలుపు గడియతీసాను. నిర్మల కోసం ఎదురు చూస్తున్న నేను ఎదురుగా నిలబడ్డ సంజీవిని చూస్తూనే నిర్ఘాంతపోయాను.

"నేను నిన్ను ప్రేమించాను విజయా! కాని మా వాళ్ళు ఈ పెళ్ళికంగీకరించడంలేదు అందుకని"

"అందుకని...."

"నన్ను మరిచిపో...."

"నవ్వేసింది విజయ ఆ సినిమా డైలాగుకు. తనవెంటపడింది అతనే ప్రేమ అంటూ మొదలుపెట్టింది అతను. మరిపెళ్ళి అన్న తన ప్రశ్నకు-అతడిచ్చిన జవాబది.

"నువ్వు చాలా గొప్పదానివి గుణంలో. అంతేకాదు నువ్వు రేపు కాబోయే గొప్ప రచయిత్రివి. నేను నీకు తగనేమో" అన్నాడు.

"ఇప్పుడవన్నీ ఎందుకు సంజీవి!"

"ఒక్క కోరిక విజయా! మన విషయాన్ని ఎప్పుడు కథగా రాయకు అర్థించాడు." అందుకనే నన్ను పొగిడాడేమో.

మగవాడికి పిరికితనం రాణించదు.

అతడిలో పిరికితనం వుంది. పైగా ఆ అర్థింపు-చిరాకు పడిపోయింది.

"మాట యివ్వవూ?"

"ప్రమాణాలమీద నాకు నమ్మకం లేదు. మాట మీద మనిషిమీదె నాకు నమ్మకం అన్నాను".

సంజీవి మాట్లాడలేదు.

ఆ తరువాత అప్పుడప్పుడు రోడ్డుమీద కన్పించేవాడు. తనను చూడగానే తప్పుచేసిన వాడిలా తల వంచుకునో, చూపు తిప్పుకొనో వెళ్ళిపోయేవాడు.

"నిర్మలగారిల్లు యిదేనా?" చంద్రం ప్రశ్నకు అవునన్నట్టుగా అతను తలూపాడు.

"మీ....మీరు.... అన్నాడు.

"నా పేరు చంద్రం. ఈమె విజయ. నిర్మల




## నయం

"ఏం తిరుగుళ్ళో ఏమిటో.... రోజూ అర్ధరాత్రికి ఇంటికొస్తారు, మా ఆయన....ఛస్తున్నాను వేగలేక.." వాపోయింది అచ్చమ్మ-బుచ్చమ్మతో

"అయితే మా ఆయనేనయం ఏ అర్ధరాత్రో వచ్చి నా నిద్ర పాడుచెయ్యరు. పొద్దున్నే ఆరుగంటలకి వస్తారు." అంది బుచ్చమ్మ

-కంబాళి (ఆదోని)

రాళ్ళలో బియ్యం —ఉత్తమ్





## ముసలి తనం

"ఏమోయ్ చిదానందం! మనం ముసలి వాళ్ళమవుతున్నామన్న విషయం తొరగా తెలుసుకోవాలంటే ఎలా? అడిగాడు సదానందం.

ఏముంది, రోడ్డుమీద పోతున్నప్పుడు నువ్వు చూసి నవ్విన అమ్మాయి దగ్గర కొచ్చేసి 'డాడీ ఊళ్ళో లేరండీ' అనకుండా వుంటే చాలు. నువ్వు వాళ్ళ డాడీ ఫ్రెండ్ వను కుని" అన్నాడు చిదానందం

—ఎమ్. సత్యవతి (రాజమండ్రి)

గారిని కలుసుకోవాలని వచ్చింది" అన్నాడు. అంతసేపు వాళ్ళను గుమ్మంలోనే నిలబెట్టాడు సంజీవి.

అయితే ఇతను....నిర్మల భర్త....నేను ఆలోచిస్తుండగానే నిర్మల లోపలినుండి వచ్చింది.

"నమస్తే....నేను విజయను" అన్నా నేను.

నిర్మల కళ్ళలో వెలుగు....

"రండి....రండి" అంది గాబరాపడిపోతూ.

వెళ్ళి కూర్చున్నాక శంకరం పెళ్ళి, ఆ తరువాత ఇటువెపు రావడంగురించి చెప్పాను చంద్రాన్ని పరిచయం చేస్తూ—

"వీరు మావారు" అంది.

"గ్లాడ్ టూ మీట్ యూ!" చంద్రం చాపిన చేయికి చేయి అందిస్తూ అదోలా అయిపోతూ నిలబడిపోయాడు.

"కూర్చోండి" అన్నాడు చంద్రం. వాళ్ళింట్లో అతడికి మర్యాదచేస్తూ.

కంగారుపడుతూ కూర్చున్నాడు.

"మా విజయ కథలు మీరు చదువుతారను కుంటా!"

"అవును....అప్పుడప్పుడు...." అన్నాడు.

నిర్మలకెంతో మాట్లాడాలనివున్నా భర్త ఎదురుగా వుండడంవల్ల ఏంమాట్లాడలేదు. నాకు, చంద్రానికి మామూలుగావున్నా సంజీవికి మాత్రం గాలి ఆడని గదిలోపెట్టినటు ఉక్కిరి బిక్కిరై పోతూ తెగ ఇబ్బందిపడిపోతున్నాడు.

కాఫీలు త్రాగాక బయలుదేరాం.

"మీరుకలిస్తే ఎంతో మాట్లాడాలనుకు న్నాను" అంది నిర్మల.

"మీ ఇబ్బందిని నేను అర్థంచేసుకున్నాను. ఉత్తరం రాయండి" అన్నాను వచ్చేస్తూ.

• • •

ఆ తరువాత—

హైదరాబాద్ నుండి రాగానే ఓ కథ రాశాను. సంజీవి రాయొద్దని చెప్పినకథే. కాని..... ఆ కథ— నిర్మల చెప్పిన కథ......... అందుకే రాశాను.

అది పత్రికలో ప్రింటయ్యాక ఓ కా[illegible] నిర్మలకు పంపిస్తూ.

"ఇది సంజీవి రాయొద్దన్న కథే. కాని.. నిర్మల చెప్పిన కథ" అంటూ రాసాను.

ఆ పత్రిక చూసిన క్షణంలో....సంజీవి.. ఎలావుంటాడో ఊహించి జాలేసింది. అ[illegible] అతని అనుమానానికి నిదర్శనంగా, నీడల నిలిచిన కథ!........